విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

స్పందన అర్జీలకు పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: స్పందనలో వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కారానికి వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టరు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించే విధంగా జిల్లా, మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 264 దరఖాస్తులు వచ్చాయి.

అంగన్‌వాడీ కార్యకర్తల అరెస్టు అన్యాయం

విశాలాంధ్ర- చింతలపూడి: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల అక్రమ అరెస్టులను ఏఐటీయుసి జిల్లా కోకన్వీనర్ తొర్లపాటి బాబు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ తమ జీతాలు పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని ప్రకటించిన హామీ అమలు చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా డిమాండ్ చేస్తుంటే అది పరిష్కరించకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు కేవలం రూ.3వేల జీతంతోనే పని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వారికి రూ.10వేలు ఇవ్వాలని కోరుతుంటే ముఖ్యమంత్రి జగన్ పెడచెవిన పెట్టి జగనన్న గోరుముద్ద పేరుతో అనేక సంస్కరణలు తెచ్చి వాటి బిల్లుల్ని కూడా నెలలు తరబడి ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసులు రాజ్యం నడుస్తుంది తప్ప ప్రభుత్వం నడవడం లేదని అన్నారు. తక్షణం అరెస్ట్ చేసిన అంగన్వాడీ మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులను విడుదల చేయాలని, వారి సమస్యలు ఈ అసెంబ్లీ సమావేశాలు సాక్షిగా పరిష్కరించాలని తుర్లపాటి బాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

పోలీసు వ్యవస్థ పటిష్టమైంది

విశాలాంధ్ర - భీమవరం టౌన్ : భారత దేశంలో పోలీసు వ్యవస్థ చాలా పటిష్టమైనదని, ముఖ్యంగా రైల్వే పోలీసు సేవలు వర్ణనాతీత మని, ప్రయాణికుల భద్రత రక్షణ కోసం 24 గంటల సేవల్లో ఆర్‌పిఎఫ్ ఒకటి అని రైల్వే అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ అందే రామాంజనేయులు అన్నారు. సోమవారం స్థానిక టౌన్ రైల్వే స్టేషన్ లో శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్ వ్యవస్థాపక దినోత్సవం, 10 మంది రైల్వే పోలీసులకు సత్కారం నిర్వహించారు. రామాంజనేయులు మాట్లాడుతూ ఈ ఆర్ పిఎఫ్ కు ఒక ప్రత్యేక చట్టం ఉన్నదని, అనేక చోరీలకు సంబంధించి ప్రయాణికులకు సంపూర్ణ న్యాయం చేశారని అన్నారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సిఐ కే దస్తగిరి మాట్లాడుతూ రైళ్లలోగాని ప్లాట్ ఫారం మీద గాని ఎటువంటి చోరీలు జరిగిన 139కు దేశ వ్యాప్తంగా ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అనంతరం రైల్వే సిఐ దస్తాగిరి, ఎస్సై ఎంపిఆర్ చౌదరి, ఏఎస్సై ఎస్ వెంకటేశ్వర్లు, నరసాపురం ఏఎస్సై లక్ష్మణ నాయక్, కానిస్టేబుల్స్ ఎస్వీ రమణ, ఎం సాహెబ్, ఎం ఏడుకొండలు, పి అంకయ్య లను సత్కరించారు. కార్యక్రమంలో న్యాయవాది ఉండపల్లి రమేష్ నాయుడు, అరసవల్లి సుబ్రమణ్యం, గంటా సుందర్ కుమార్, భవన్స్ ఎన్ సిసి ఆఫీసర్ శేఖర్, ఎన్ సీసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఆప్కాస్ లో ఉన్న మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భజంత్రీ శ్రీనివాసరావు,ఏలూరు జిల్లా అధ్యక్షులు కూన పాముల విగ్నేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు తోర్లపాటి బాబు మాట్లాడుతూ ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఈనెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు దశల వారిగా ఉద్యమానికి పిలుపునిచ్చిందని దాన్లో భాగంగా సోమవారం ఏలూరు జిల్లా కలెక్టర్ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశామన్నారు. ఆప్కాస్‌లో నూతనంగా చేరిన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు చెల్లించాలని, స్కూలు స్లిప్పర్స్ క్లాప్ ఆటో డ్రైవర్లకు కనీస వేతనం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు జిపిఎఫ్ ఖాతాలు ప్రారంభించాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలం కేటాయించి ప్రభుత్వమే ఇల్లు నిర్మించాలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు ఆప్కాస్ కార్మికులకు యూనిఫామ్ కొబ్బరినూనె సబ్బులు ఇవ్వాలని, జనాభా ప్రాతిపదికన మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జిల్లా సహాయ కార్యదర్శి బొక్క శ్రీనివాస్ ఉన్నారు.

తణుకులో : మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ తణుకు పట్టణ కార్యదర్శి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి)తణుకు శాఖ అధ్యక్షులు బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 21 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు దశల వారీగా నిర్వహించు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దాని నాగరాజు మాట్లాడుతూ కాంట్రాక్ట్ పారిశుధ్య, మునిసిపల్ వర్కర్స్ లను క్రమబద్ధీకరించాలని,సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం వేతనం రూ. 26వేలు అందజేయాలని కోరారు. మున్సిపల్ కార్మికుల అపరిష్కృత సమస్యలు పరిష్కారానికి, సమానపనికి సమానవేతనం, హెల్త్ అలవెన్సు బకాయిలు చెల్లించా లని, పర్మినెంట్ కార్మికుల జి.పి.ఫ్ ఖాతాలు తెరవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు మందుల ముత్తయ్య,గెద్దం వెంకటేశ్వరరావు, బంగారు నూకరాజు, మందుల లక్ష్మి,గిద్ద అన్నపూర్ణ, కొమ్మత్తుల రవి, గంద్రపు శీను, గుడేలు వెంకటేశ్వరరావు, సరెళ్ల రాము,రాయి తాతారావు, రాయి వెంకటేశ్వరరావు, ఆరుగోలు శ్రీను, ఆరుగోలు రమేష్, పసల అప్పన్న, రమణ, నూనె రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో: మున్సిపల్ కార్మికులకు పెండింగులో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ఆఫ్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని రూ.26,000 కనీస వేతనం అందచేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నెక్కంటి సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు, ఎఐటీయుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు డిమాండ్ చేశారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఎఐటీయుసి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా తమ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం భీమవరం కలెక్టర్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు ఆందోళన నిర్వహించి డిఆర్ఓ కె.కృష్ణవేణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెండింగులో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, ఆఫ్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 వేలు మంజూరు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీమ్ కోర్టు జిఓ 151 అమలు చేయాలని, మృతిచెందిన కార్మికులకు మట్టి ఖర్చులు ఇవ్వాలని, పి.ఎఫ్., ఇ ఎస్ ఐ కార్డులు ప్రభుత్వం ఇవ్వలని, హెల్త్ కార్డులు ఇచ్చి, హెల్త్ అలవెన్సు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. చీపుర్లు, కొబ్బరినూనె, చెప్పులు, సబ్బులు అందచేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రాష్ట్ర నాయకులు వాసు, ఎం.లక్ష్మీపతి, బి.సత్యనారాయణ, నీలపు శ్రీను, యోహాను, ఎల్.రాము తదితరులు పాల్గొన్నారు

రీ సర్వే పారదర్శకంగా జరపండి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : మండలంలో మంగపతి దేవి పేట గ్రామ రెవెన్యూ పరిధిలో జగనన్న భూ రక్ష లో భాగంగా భూ సర్వే జరిపారు గానీ 80 శాతం వరకు భూమి హెచ్చుతగ్గులు ఎక్కువగా ఉన్నాయని సత్వరమే వాటిని పరిష్క రించాలని సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న స్పందన కార్యక్రమంలో ఎంపీడీవో బేబీ శ్రీలక్ష్మికి, తహసీల్దార్ పి.నాగమణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగనన్న భూ రక్షా సర్వేలో ఒకరి భూమిలో ఒకరికి భూమి ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా చూపిస్తున్నదని మీసేవ కేంద్రంలో కానీ, సచివాలయంలో కానీ, అడంగల్ రావడంలేదని శ్రీనివాసరావు తెలిపారు. గత నాలుగు రోజుల నుండి మంగపతి దేవి పేట గ్రామానికి చెందిన భూముల రిజిస్ట్రేషన్ కోసం పోలవరం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళుతుంటే రిజిస్ట్రే షన్లు కూడా నిలుపుదల చేశారని , రెవెన్యూ రికార్డులు ఓపెన్ అవ్వక పోవడంతో రైతులు బ్యాంకులలో రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా ఉపయోగం లేదని, ఈ విషయంపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి మంగపతి దేవి పేట గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూముల సమస్యను పరిష్కరించాలని శ్రీనివాసరావు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శితాడిగడప ఆంజనేయ రాజు,కట్టా లక్ష్మణరావు,గుదే మంగరావు, జక్కు సుబ్బారావు పాల్గొన్నారు.

అంగన్వాడీ వర్కర్ల అరెస్టులు అన్యాయం

విశాలాంధ్ర -భీమవరం: అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చలో విజయవాడ వెళ్తున్న సందర్భంగా అంగన్వాడి టీచర్లను ఆయాలను పోలీసులు అక్రమ అరెస్టులు ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. అంగన్వాడి జిల్లా కార్యదర్శి డి.కళ్యాణ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వీ గోపాలన్ , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి వర్కర్స్ కు తెలంగాణ కంటే మెరుగైన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గతంలో చంద్రబాబునాయుడు కూడా అంగన్వాడీలపై గుర్రాలతో తొక్కించి నిర్బంధాన్ని ప్రయోగించడం వలన చంద్రబాబు నాయుడిని అంగన్వాడీ వర్కర్లు ఇంటికి పంపించారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధానం కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు బి.వాసుదేవరావు, వైకుంఠరావు, సావిత్రి, రాజేశ్వరి, మాధవి, నాగరత్నం, పద్మ, ధనలక్ష్మి, ఎల్ ఎస్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

27న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు ఉపసంహరించాలని కోరుతూ సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వ ర్యంలో ఈ నెల 27న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా విజయవంతం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించి ట్రూ ఆప్, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు రైతుకు ఉరితాడని తక్షణం ఉపసంహరించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చట్ట సవరణను ఉపసంహరించి, విద్యుత్ చార్జీల భారం తగ్గించే వరకు చేసే ఉద్యమాలలో ప్రజలందరూ, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వం దిగి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు.

ఏపీ మహిళా సమాఖ్య తణుకు అధ్యక్ష, కార్యదర్శులుగా దేవి, అరుణకుమారి

విశాలాంధ్ర-తణుకు: ఏపీ మహిళా సమాఖ్య తణుకు పట్టణ అధ్యక్షురాలుగా సావారపు దేవి, కార్యదర్శిగా వలవల అరుణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం తణుకులో వంక సత్యనారాయణ స్వరాజ్య భవనంలో ఏపీ మహిళా సమాఖ్య తణుకు పట్టణ మహాసభ జరిగింది. ఈ మహాసభలో తణుకు పట్టణ నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఉమామహేశ్వరి, కమిటీ సభ్యులుగా పిండి సత్యవతి, దుర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో ఏపి మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, నెక్కంటి జగదాంబ, ప్రధాన కార్యదర్శి సికిలే పుష్ప కుమార్,సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల అరెస్టుకు ఖండన



విశాలాంధ్ర-కామవరపుకోట: అంగన్వాడి వర్కర్స్ మధ్యాహ్న భోజన కార్మికులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం అమరావతి ధర్నా చౌక్ వద్దకు ధర్నాలో పాల్గొనడానికి వెళుతున్న అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడాన్ని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా తాను ముఖ్యమంత్రి అయితే ఉపాధ్యాయ ఉద్యోగ అంగన్వాడి తో సహా కార్మికులను ఆదుకుంటానని ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. అంగన్వాడీ వర్కర్లకు నెలకు రూ.26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్ అయిన తర్వాత పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సీనియర్ అంగన్వాడి వర్కర్లను సూపర్వైజర్స్ ప్రమోషన్ ఇవ్వాలని, మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా గుర్తించా లన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

లిడ్‌క్యాప్ డైరెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర - లింగపాలెం : లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్‌ను ధర్మాజీగూడెం సీఎస్ఐ చర్చిలో జరిగిన కార్యక్రమంలో చర్చి ఫాదర్లతో పాటు సంఘ సభ్యులు, ప్రజాప్రతి నిధులు, వాలంటీర్లు సత్కరించారు. చర్చి ఫాదర్‌లు జగన్మోహన్‌రావు, దివాకర్‌లు ధర్మాజీగూడెం సహకార సంఘ చైర్‌పర్సన ఉప్పలపాటి వరప్రసాద్, వైసీపీ గ్రామ అధ్యక్షుడు మేకల రాజు, వైసీపీ నాయకులు మోరంపూడి జగన్, మండలపు వేణు, గారపాటి రాంబాబు, సచివాలయ కన్వీనర్లు నూతలపాటి శ్రీను, గుడిమెట్ల శ్రీను, వైసీపీ విభాగపు కాపు సంఘ నాయకుడు చల్లా గంగాధర్ వాలంటీర్లు పాల్గొని విడివిడిగా సన్మానించారు. కార్యక్రమంలో ఫాదర్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సందీప్ చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం లిడ్‌క్యాప్ డైరెక్టర్ పదవిని ఇవ్వటాన్ని అభినందించారు.

760 ఇళ్లకు బిల్లులు ఇప్పించండి

విశాలాంధ్ర-చాట్రాయి : గత ప్రభుత్వ పాలనలో చాట్రాయి మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన 760 ఇళ్లకు ఏళ్ళు గడుస్తున్నా ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఈవీ శ్రీనివాసరావు స్పందనలో వినతి పత్రం అందజేశారు. సోమవారం ప్రభుత్వం చాట్రాయి లో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ విశ్వనాథరావుకు ఆయన వినతి పత్రం అందజేశారు. 760 మందిలో దళితులు బలహీన వర్గాలు గిరిజనులు ఇతర పేదలు ఉన్నారని వివిధ స్థాయిల్లో వారికి చెల్లించాల్సిన బిల్లులు కోటి ?60 లక్షల రూపాయల పైగా పెండింగ్ వుందన్నారు. ప్రభుత్వం పేదలకు న్యాయం చేయాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతతో అందరికీ ఆరోగ్యం

జిల్లాలో 20.06 లక్షల మంది ఆరోగ్యంపై సురక్ష సర్వే

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయమైన జగనన్న ఆరోగ్య సురక్షతో, ప్రతి గడప గడపకు తిరిగి వాలంటీర్లు ప్రజల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేస్తున్నారు.

ఇందుకు ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రూపొందించారు. అందుకు అనుగుణంగా ప్రత్యేక విధులను ఆయా జిల్లా అధికారులకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులకు ఏడు ప్రాథమిక పరీక్షలు చేసి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి పరిష్కంచేందుకు ప్రభుత్వం సమగ్ర సర్వేను నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఏఎన్ఎమ్‌లు 5 లక్షల గృహాల్లో సర్వే చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. పేదల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారు. ఆ తర్వాతవైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారు. దీనిద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందు గానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యం. 5 దశల్లో ఈ కార్యక్రమం అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రజా రోగ్యమే లక్ష్యంగా ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం తరహాలోనే 'జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కూడా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారు.

బాపట్లకు తరలిన కూలిదండు

విశాలాంధ్ర-ఏలూరు: బాపట్లలో జరుగుతున్న బికే ఎంయు 22వ మహాసభలలో బికే యంయు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కార్యకర్తలు పెద్ద ఎత్తున కూలి దండు మహా ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కలిశెట్టి వెంకట్రావు అగ్ర బాగాన ఉండి ఉమ్మడిప్రదర్శనను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తరఫున నిర్వహించారు.

టీడీపీ జల దీక్షలు

విశాలాంధ్ర- ఉంగుటూరు : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఉంగుటూరులో రిలే నిరహార దీక్షలు చేస్తున్న గణపవరం, నిడమర్రు మండలాల నాయకులు సోమవారం ఉంగుటూరులో ఏలూరు ప్రధాన కాలవలో జల దీక్ష చేసారు. తొలుత రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద అర్థం నగ్న ప్రదర్శనలో కూర్చున్నారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధక్షులు గన్ని వీరాంజనేయులు, నియోజకవర్గంలో నాలుగో మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన : ఉంగుటూరు మండల టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నేకూరి ఆశీర్వాద ఆధ్వర్యంలో ప్రదర్శనగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. చంద్రబాబు ను అక్రమ అరెస్టు చేసారని వెంటనే విడుదల తాసిల్దార్ ఏవి రమణారావుకు చేయాలని టిడిపి ఎస్సీ సెల్ నాయకులు వినతి పత్రం ఇచ్చారు.

విద్యార్థుల మద్దతు : చంద్రబాబు నాయుడు ను విడుదల చేయాలని కోరుతూ ఉంగుటూరు దీక్ష శిబిరం వద్ద మేము సైతం అంటూ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో బండారు మధుబాబు,నల్లా ఆనంద్ కుమార్ , కడియాల రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - భీమవరం టౌన్: విద్యుత్ వైర్లు ఎర్త్ అవటంతో కరెంటు స్తంభాలపై ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలు అదుపు చేయడంతో భారీ ప్రమాదం తప్పింది. వివరా ల్లోకి వెళితే భీమవరం వన్ టౌన్ నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్ లో మానస బార్ కి వెళ్లే రోడ్లో గల కరెంటు స్తంభం పై ఒక్కసారిగా మంటలు రావడంతో ఆ స్తంభానికి కట్టి ఉంచిన కేబుల్ వైర్లు అంటుకుని భారీగా మంటలు చెలరేగాయి. ఆ స్తంభం పైనే హై టెన్షన్ వైర్లు ఉండటంతో అటు ఇటుగా వెళ్లే ప్రయాణికులతో పాటు, చుట్టుపక్కల షాపుల యజమానులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. తగలబడ్డ కేబుల్ వైర్లు తెగి రోడ్డు మీద పడ్డాయి. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలు అదుపు చేయడంతో షాపుల యజమానులు ఊపిరి పీల్చుకున్నారు.

అరాచకపాలనకు ముగింపు పలుకుదాం

విశాలాంధ్ర - లింగపాలెం : రాష్ట్రంలో అక్రమ పాలన సాగుతోందని ప్రజలు దీనిని గమనించి రాబోయే రోజుల్లో వైసీపీకి గుణపాఠం చెప్పి జగన్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి దించేయాలని టీడీపీ నాయకులు తెలిపారు. తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ధర్మాజీగూడెంలో సోమవారం రిలే దీక్షను చేపట్టారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతూరి శ్రీనివాస్(స్వామి) ఆధ్వర్యంలో జరిగిన ఈ దీక్ష కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, టీడీపీ మద్ధతుతో గెలిచిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు టికెట్‌ను ఆశిస్తున్న ఆశావహులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దీక్షలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా సీఎంగా ఉన్న జగన్ అరాచక పాలన చేస్తున్నాడని దుయ్య బట్టారు. రాష్ట్రంలో ప్రజలకు ప్రశాంతత లేదని ఆరోపించారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో పాల్గొన్న వారంతా గ్రామంలో భారీగా కొవ్వొత్తులతో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర - కలిదిండి: ప్రభుత్వ పాఠశాలకు దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అనిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముసునూరి రవీంద్రనాథ్ ఠాగూర్ రూ.2.50 లక్షల విలువైన సోలార్ సిస్టం ను పాఠశాల భవనం పై ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతలు వివిధ రూపాలలో ఆర్థిక సహకారం అందిస్తున్నారని అన్నారు. అనంతరం రవీంద్రనాథ్ ఠాగూర్‌కు శాలువా కప్పి మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పేటేటి స్వర్ణకుమారి ఉపసర్పంచి పీతల రాజబాబు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు మాగంటి శ్రీమన్నారాయణ, వల్లభనేని శ్రీనివాస చౌదరి, తోకల సింగరయ్య, ఎస్ఎంసి చైర్మన్ ఎం. స్వరూపారాణి, పూర్వపు ప్రధానోపాధ్యాయులు బి.వి వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫ్ పూణె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూణె-411014
శాఖ కార్యాలయం : బజాజ్ ఫిన్ సర్వ్ డో.నం.22-11-11, 1వ అంతస్తు, ఈశ్వర టవర్స్, మావుళ్లమ్మ గుడి సెంటర్ వద్ద, యాక్సిస్ బ్యాంక్ పైన, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201.
అధీకృత అధికారి వివరాలు : పేరు : క్రాంతి కె., ఇ మెయిల్ ఐడి : kranthi.k@bajajfinserv.in
మొబైల్ నం.:+919948985257

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ('యాక్ట్') క్రింద బిడ్డింగ్ నోటీసు ద్వారా బహిరంగ వేలం

క్రింద వివరించబడిన స్థిరాస్తిని మరియు పేర్కొన్న స్థిరాస్తి ('సెక్యూర్డ్ అసెట్/ఆస్తి') బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ('బిఎఫ్ఎల్') కి తనఖా పెట్టారని, SARFAESI చట్టం 2002 నియమాల ప్రకారం అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారని దీని ద్వారా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. దిగువ వివరించిన విధంగా బిఎఫ్ఎల్ కి చెల్లించాల్సిన రుణ బకాయిలు, వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటి కోసం బిడ్డింగ్ ద్వారా సెక్యూర్డ్ అసెట్ బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుంది. సెక్యూర్డ్ అసెట్ ను "ఎక్కడ ఉంది" "ఏమిటి అంటే" "అక్కడ ఏమైనా" మరియు "రికోర్సు లేకుండా ప్రాతిపదికన" సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ (ఇకపై నియమాలుగా సూచిస్తారు) యొక్క రూల్ నం.8 మరియు 9 క్రింద విక్రయించబడుతోంది మరియు బిడ్డింగ్ నిర్వహించబడుతుంది. మరియు షరతులు మరియు నియమాలు ఇక్కడ క్రింద పేర్కొనబడ్డాయి.:

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా	విక్రయించబడిన ఆస్తి యొక్క రికవరీ కొరకు సెక్యూర్డ్ డెబ్ట్
రుణగ్రహీత శ్రీ బాలాజీ ఆక్వా నీడ్స్, దీని ప్రొప్రైటర్ ద్వారా ఆర్/ఓ. షాప్ నం.33, శ్రీ సాయి వరలక్ష్మి కాంప్లెక్స్, తాళ్లరేవు మండలం, కాపుల పాలెం జంక్షన్, భీమారం, ఆంధ్రప్రదేశ్-533464, ఫోన్ :9014866669 ఇ మెయిల్ : Sribalajiaquaneeds@gmail.com	సహ రుణగ్రహీత 1. దండు జ్యోతి నాగ వెంకట కిరణ్ బాబు, తండ్రి. దండు వెంకట సబ్బరాజు, ఆర్/ఓ., డో.నం.2-128/1, పోస్ట్ ఆఫీస్ వీధి, పోస్ట్ ఆఫీస్ వద్ద, ఉండి మండలం, వండ్రం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534199, ఫోన్ : 9014866669 ఇ మెయిల్ : Sribalajiaquaneeds@gmail.com 2. దండు వరలక్ష్మి, భర్త. దండు వెంకట సబ్బరాజు, ఆర్/ఓ., డో.నం.2-128/1, పోస్ట్ ఆఫీసు వీధి, పోస్ట్ ఆఫీసు వద్ద, ఉండి మండలం, వండ్రం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534199. ఫోన్ : 9014866669 ఇ-మెయిల్ : Sribalajiaquaneeds@gmail.com	మొత్తం రూ.24,50,663/- (ఇరవైనాలుగు లక్షల యాభై వేల ఆరువందల అరవైమూడు రూపాయలు మాత్రమే) లోన్ ఎకౌంట్ నం.: 519BLSET076482 లో 22 సెప్టెంబరు 2023 నుంచి వర్తించే తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా

టైటిల్ డీడ్ హోల్డర్ పేరు	ఆస్తి వివరణ	బిడ్ల ప్రారంభం యొక్క ప్రదేశం, తేదీ మరియు సమయం	రిజర్వు ధర/ ఇఎమ్‌డి/ బిడ్ ఇంక్రిమెంట్	పాల్గొనడానికి అభ్యర్థన లేఖను సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం/కెవైసి డాక్యుమెంట్లు/ ఇఎమ్‌డి మొదలైన వాటి రుజువు
శ్రీ బాలాజీ ఆక్వా నీడ్స్, దీని ప్రొప్రైటర్ ద్వారా మరియు దండు జ్యోతి నాగ వెంకట కిరణ్ బాబు, తండ్రి. దండు వెంకట సబ్బరాజు మరియు దండు వరలక్ష్మి, భర్త. దండు వెంకట సబ్బరాజు	ఆంధ్రప్రదేశ్ 534199, పశ్చిమ గోదావరి, ఉండి మండలం, వండ్రం గ్రామపంచాయతీ ఏరియా, వండ్రం గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఆర్.ఎస్.నం.174/1, డో.నం.2-37 (పాత డో.నం.2-35(2), 2-35 (3)), సరిహద్దులు: తూర్పు: బుద్ధరాజు త్రిమూర్తులు యొక్క గోడ, పడమర: బిల్ల రాజయ్య ఇల్లు, ఉత్తరం: గొట్టుముక్కల బంగారయ్య యొక్క గోడ, దక్షిణం: రాజవీధి/పంచాయతి సిసి రోడ్డు.	తేదీ: 13/10/2023 సమయం: ఉ.11.00 గం. ప్రదేశం : బజాజ్ ఫిన్‌సర్వ్ డో.నం.22-11-11, 1వ అంతస్తు, ఈశ్వర టవర్స్, మావుళ్లమ్మ గుడి సెంటర్ వద్ద, యాక్సిస్ బ్యాంక్ పైన, భీమవరం,పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534201.	రిజర్వు ధర: రూ.18,49,716/- (పద్దెనిమిది లక్షల నలభై తొమ్మిదివేల ఏడువందల పదహారు రూపాయలు మాత్రమే) ఇఎండి: రిజర్వుధరలో 10% ** అక్కడికక్కడే బిడ్ ఇంక్రిమెంట్ అనుమతించబడదు.	12/10/2023 సా॥ 5:00 గం.లకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: 26/09/2023 నుంచి 10/10/2023 వరకు ఉ.10:00 గం. నుంచి సా.4:00 గంటల మధ్య

బహిరంగ వేలం యొక్క షరతులు మరియు నియమాలు క్రింది విధంగా :
1. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి తెలిసిన లేదా తెలియని ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్నీ భారాలతో "ఎక్కడ ఉన్నదో", "అదేదో" మరియు "రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" బహిరంగ వేలం నిర్వహించబడుతోంది. బిడ్ ఫారమ్, డిక్లరేషన్, పబ్లిక్ వేలం యొక్క సాధారణ నిబంధనలు మరియు షరతులను బజాజ్ ఫిన్‌సర్వ్ డో.నం.22-11-11, 1వ అంతస్తు, ఈశ్వరటవర్స్, మావుళ్లమ్మ గుడి సెంటర్ దగ్గర, యాక్సిస్ బ్యాంక్ పైన, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534201 కార్యాలయం నుండి పొందవచ్చు
2. రిజర్వు ధర కంటే తక్కువగా సెక్యూర్డ్ అసెట్ విక్రయించబడదు.
3. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, ఉద్దేశించిన బిడ్డర్లు ఏవైనా క్లెయిమ్‌లు, ఛార్జీలు, బకాయిలు, భారాలకు సంబంధించి వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయడం మరియు వారి బిడ్‌ను సమర్పించే ముందు ఆస్తి యొక్క టైటిల్, పరిధి/కొలత గురించి సంతృప్తి [illegible]

[illegible]

తేదీ : 26/09/2023, ప్రదేశం : భీమవరం సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వే వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో చేపట్టిన ఇంటింటి సర్వేను వేగవంతం చేసి ఈ నెల 30వ తేదీనాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై జిల్లాస్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమం ఈనెల 30వతేదీన ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రతిగ్రామంలోను ఎఎన్ఎంలు, ఇంటింటి సర్వే చేపట్టి టోకెన్ లను పంపిణీ చేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జగనన్న సురక్ష సర్వే జిల్లాలో కొన్ని మండలాల్లో వెనుకబడి వుందని దీనికి గల కారణాలను సమావేశంలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 30వ తేదీలోగా సర్వేను,టోకెన్ల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డిపిఓ టి. విశ్వనాథ్ శ్రీనివాస్, పశుసంవర్ధకశాఖ జెడి జి. నెహ్రూబాబు, డిఎంహెచ్ఓ డాక్టర్ శర్మిష్ట, అదనపు డిఎంహెచ్ఓ డాక్టర్ రాజీవ్, జిఎస్ డబ్ల్యూఎస్ నోడల్ అధికారి రమణ, డ్వామా పిడి ఎ. రాము, డిఇఓ శ్యామ్ ప్రసాద్, ఆర్ డబ్ల్యు ఎస్ఇ వెంకటేశ్వరరావు, తదితర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులకు భూమిపూజ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముందంజలో ఉన్నామని ఎంపీపీ గంజిమల రామా రావు పేర్కొన్నారు. కొయ్యలగూడెం పట్టణం నుండి కన్నాపురం వెళ్లే రహదారికి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ కి సోమవారం ఎంపీపీ గంజిమల రామారావు, జడ్పీటిసి సభ్యులు దాసరి శ్రీలక్ష్మి, సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం బాలరాజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజా సమస్యలు విన్నారని, గ్రామాలలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, ఎంపీటీసీ సభ్యులు చింతా శ్రీదేవి, ఘంటసాల సీనమ్మ, ఉప సర్పంచ్ కొండలరావు, వార్డు మెంబర్లు పూలపల్లి రవికుమార్, గోలిశెట్టి ప్రసాద్, ముప్పిడి చిన్నబాబు, మారిశెట్టి శ్రీనివాస్, కొనకళ్ళ రాము, మడుతూరి శ్రీను, చిటికెన నాగార్జున నిక్కర్ నాగేశ్వరరావు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెంలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన సంతాన వినాయకుడి విగ్రహం నిమజ్జనం సందర్భంగా సోమవారం భారీ ఊరేగింపు జరిగింది. ఊరేగింపు ముందు స్వామి వారి లడ్డూను గ్రామానికి చెందిన నేలటూరి సత్యం మాస్టర్ కుమారుడు వరుణ్ బాబు రూ.5000కు బహిరంగ వేలంలో దక్కించుకున్నారు. మరో లడ్డును వెంప రాజు రూ.2416 వేలంలో దక్కించుకున్నారు. లడ్డు పాట అనంతరం స్వామివారి ఊరేగింపు గ్రామంలో వీధి వీధిన మేళ తాళాలు, డిజే సంగీతాలు మధ్య మహిళలు, యువకులు నృత్యాలు తో "జై బోలో గణేష్ మహరాజ్ కి జై" అంటూ..ముందుకు సాగింది. ఊరేగింపు అనంతరం చెరువులో నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గెడ్డం జనార్ధన్, గెడ్డం వీరబాబు, పాముల వరప్రసాద్, జెట్టి సత్యనారాయణ, విద్యాసాగర్ వీర్నాల, బట్టు రాజీ, శంకర్, కోటపాటి రాజేష్, సిద్దు పాముల, బట్టు గోపి, బట్టు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కడియద్ద సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేతలు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : కడియద్ద గ్రామ సర్పంచ్ యాతం వెంకటలక్ష్మి బూరయ్యల కుటుంబాన్ని సోమవారం వైకాపా నేతలు పరామర్శించారు. ఇటీవల యాతం బూరయ్య తండ్రి యాతం వెంకన్న మరణించారు. బూరయ్య సతీమణి వెంకటలక్ష్మి కడియద్ద గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. బూరయ్య వైకాపా నాయకులుగా ఉన్నారు. బూరయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన తండ్రి వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల మాజీ జడ్పీటిసి, గ్రామ సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్, ప్రస్తుత జడ్పీటిసి ముత్యాల ఆంజనేయులు, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జద్దు హరిబాబు, గ్రామ వైకాపా నాయకులు ధారపురెడ్డి శ్రీనివాసు, ఇంకా పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్.బి.కె వద్ద పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా పౌరసరఫరాల సంస్థ నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల (రైతు భరోసా కేంద్రం) వద్ద పనిచేసేందుకు అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్పర్లు భర్తీ చేయుటకు ఆన్ లైన్ విధానంలో స్వీకరించిన దరఖాస్తులను ఈనెల 27వతేదీన పరిశీలించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు నియామక ధరఖాస్తులను వారి విద్యా, ఇతర అర్హతలు పరిశీలించుటకు ఈ నెల 27 వ తేదీ బుధవారం ఉ.10.00 గంటలకు ఏలూరులోని కలెక్టరేట్ కాంపౌండ్లో గల గోదావరి మీటింగ్ హాలలో జిల్లా ఎంపిక కమిటీ చైర్మన్, సంయుక్త కలెక్టర్, ఏలూరు వారి ఆధ్వర్యంలో జిల్లా ఎంపిక కమిటీ సభ్యులు చేత దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఇతర వివరాల కొరకు జిల్లా అధికారిక వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

27న జంగారెడ్డిగూడెం మండలంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రతి బుధవారం, శుక్రవారం మండలస్థాయిలో జేకేసి (గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా జంగారెడ్డిగూడెం మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీ బుధవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు.జంగారెడ్డిగూడెం అశ్వారావుపేట రోడ్డులోని సరిత హాస్పటల్ దగ్గర శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఈనెల 27వ తేదీ బుధవారం ఉదయం గం.10.00నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మండలం ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో అందరు జిల్లాఅధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : పట్టణంలోని గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో హుండీల లెక్కింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు . ఏలూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి బి. లక్ష్మి నరసింహారావు పర్యవేక్షణలో జరిగిన హుండీల లెక్కింపు లో 92 రోజులకు గాను రూ.7,90,846 ఆదాయం లభించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు తెలియజేశారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఏలూరుకు చెందిన శ్రీ దుర్గా శివ సాయి రిటైర్డ్ ఉద్యోగులసేవా సంఘం సభ్యులు,వాసవి సేవా సంఘం జంగారెడ్డిగూడెం, ములగలంపల్లి మహిళా మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వాసవి నగేష్ పాల్గొన్నట్లు ఈఓ మానికల రాంబాబు తెలియజేశారు.

అంగన్వాడీ కార్యకర్తల అరెస్టు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: అంగన్వాడి కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలను సోమ వారం జంగారెడ్డిగూడెం ఆర్టీసి బస్టాండ్ వద్ద అడ్డుకు న్నారు. జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం,బుట్టాయగూడెం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు సోమవారం ఉదయం అధికసంఖ్యలో ఆర్టీసి బస్టాండ్ కు చేరుకుని విజయవాడ బస్సుల్లో ఎక్కిన అనంతరం పోలీసులు అక్కడకు చేరుకుని అంగన్వాడీ కార్యకర్తలను బస్సులోనుండి క్రిందికి దింపి అరెస్టు చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తుండగా అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు.సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎస్.కే.సుభాషిణి ని పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు జీపు ఎక్కిస్తుండగా అంగన్వాడీ కార్యకర్తలు అడ్డుకున్నారు.అంగన్వాడీ కార్యకర్తలకు పోలీసులకు తీవ్రంగా వాగ్వాదం జరుగుతుండగా ఆర్టీసి బస్టాండ్ అరుపులతో హోరెత్తింది.ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎస్ కే.సుభాషిణి మీడియాతో మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా ఉద్యమాలు చేస్తుంటే మహిళలని చూడకుండా అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.పోలీసుల అరెస్టులతో ఉద్యమాలు ఆగవన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఉషా రాజేశ్వరి,విజయ్ కుమారి, సుబ్బ లక్ష్మి,విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కళాకారుడి మృతి

విశాలాంధ్ర-భీమడోలు: డోకలవారి వీధికి చెందిన అమ్మవారి ప్రబ ఊరేగింపులో విషాదం చోటు చేసుకుంది. ఉత్సవాల సందర్భంగా శక్తి వేష బృందంలోని కళాకారుడు గుండె పోటుతో మృతిచెందాడు. ఊరేగింపులో నాట్యమాడుతూ తూలి ముందుకు పడిపోవడంతో, సాటి కళాకారులు హుటా హుటిన స్థానిక ఆర్ఎంపి వద్దకు చికిత్స నిమిత్తం తీసుకువెళ్లారు. అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారణ చేశారు.మృతుడు ఏలూరు మండలం పోణంగి గ్రామానికి చెందిన వేమూరి పోతురాజు (40)గా గుర్తించారు. కళాకారుడు మరణించడంతో మిగిలిన కళాకారులలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఆలయానికి రూ. 50 వేల విరాళం

విశాలాంధ్ర - లింగపాలెం : మఠంగూడెం గ్రామంలో కోదండరాముని ఆలయానికి మైత్రి డెవలపర్స్ అధినేత భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి రూ. 50 వేలు విరాళం అందించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలకు అదనంగా మరో 5 వేల 500 రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వినాయకచవితి ఉత్సవ కమిటీ సభ్యులు సూరారెడ్డిని ఘనంగా సత్కరించి ఈయన సేవలను కొనియాడారు.

టీడీపీ నాయకులు బాబుతో నేను కరపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - కలిదిండి: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరె స్టును ఖండిస్తూ బాబుతో నేను, మేము అని ఆయనకు మద్దతుగా టీడిపి నాయకులు కర పత్రాలు పంపిణీ చేశారు. సోమవారం కలిదిండిలో టీడిపి పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, టీడిపి నాయకులు షాపులకు, ఇళ్లకు వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోగిరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పై ఎన్ని కేసులు పెట్టిన పున్నమి చంద్రుడు వలె బయటికి వస్తారని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజలలో, ఐటీ ఉద్యోగులలో, పక్కనున్న రాష్ట్రాలలో, విదేశాలలో ఉన్నవారు, మహిళలు తమ నిరసనలు తెలియజేస్తున్నారు. చంద్రబాబుకు అండగా ప్రజల మద్దతు ఉందన్నారు ఈ కార్యక్రమంలో కొడాలి వినోద్, ఏఎంసీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస చౌదరి, మాజీ జెడ్పీటీసీ నున్న. రమాదేవి, మాజీ ఎంపీటీసీ లంక రత్నరావు, అంద్రాజు శ్రీనివాసరావు, కురెళ్ళ. ఏడుకొండలు, పరస వెంకటస్వామి, టీడిపి నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మండపాన్ని జైలుగామార్చిన జగన్ రెడ్డి



విశాలాంధ్ర - చాట్రాయి : శుభకార్యాలు జరుపుకునే కళ్యాణ మండపాన్ని కూడా జైలు కింద మార్చి అంగన్వాడి ఆడపడుచులను అరెస్టు చేసి నిర్బంధించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికేదక్కిం దని నూజివీడు ఎఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీని వాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అంగన్వాడీ కార్యకర్తలను విజయవాడలో నిర్బం దించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నిన్న కాక మొన్న నిరసనలు జరిపే తీరుపై వైసిపి నేతలు అసెంబ్లీలో ఏం మాట్లాడారో అప్పుడే మరిచిపోయారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలో ఉన్నప్పుడు అంగన్వాడీల దీక్ష శిబిరాల్లోకి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ఏమీ హామీలు ఇచ్చారో గుర్తుకు రావడం లేదా అన్నారు. ప్రజలు ప్రజాస్వామ్య వాదులు అందరూ ఈ నిర్బంధాలను తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. నిరసనలు జరిపే చోటులోనే కాకుండా బీసెంట్ రోడ్‌లో షాపింగ్ చేసుకునే వారిని రోడ్లపై నడిచే వారిని కూడా అమానుషంగా నిర్బంధించి ఆటోనగర్ కళ్యాణ మండపంలో నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా పాలనని ధ్వజమెత్తారు.

ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు ఎస్వీఆర్ సర్కిల్ వద్ద సోమవారం జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవం జరిగింది. సభ అనంతరం హౌసింగ్ బోర్డ్ ఎస్వీఆర్ సర్కిల్ నుంచి శేష మహల్ సెంటర్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఫార్మసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఔషధ వినియోగంతోనే మనిషి జీవితం మనుగడ ఆధారపడి ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనాకు మందు కనిపెట్టిన అరుదైన ఘనత భారతదేశానికే దక్కుతుందని వక్తలు తెలియజేశారు.వైద్య రంగంలో డాక్టర్ల తర్వాత ఫార్మాసిస్టులకే అత్యధిక ప్రాధాన్యత ఉందని ప్రపంచ ఫార్మాసిస్టు దినోత్సవ సభలో వక్తలు పేర్కొన్నారు.అతి త్వరలోనే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మొట్టమొదటిసారిగా తాడేపల్లి గూడెంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల డిప్యూటీ సీఎం కొట్టు సత్య నారాయణ కృషితో ఏర్పాటు కాబోతోందని కొట్టు విశాల్ పేర్కొ న్నారు. ఈ సభ, ర్యాలీ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్, వైకాపా యువ నాయకులు కొట్టు విశాల్, ఆదికవి నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ అశోక్, తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చైతన్య కుమార్, సీనియర్ జర్నలిస్టు కే.రామకృష్ణ, ఫార్మసీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూపాట కైవసం చేసుకున్న గన్నవరం యువకుడు

విశాలాంధ్ర-మండపల్లి : మండల కేంద్రమైన మండపల్లి రైల్వే స్టేషన్ రోడ్లో వేంచేసి ఉన్న శ్రీకోదండ రామాలయం నందు శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి 6వ వార్షిక మహోత్సవం ముగింపు సందర్భంగా 5 రోజుల పూజలు అందుకున్న 6కేజీల లడ్డు వేలంపాట నిర్వహించగా గన్నవరం గ్రామస్తులు కూనపరెడ్డి వీరబాబు రూ 10,100 కు స్టేషన్ రోడ్ లడ్డు కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డు కైవసం చేసుకున్న వీరబాబుకు లడ్డు ప్రసాదాన్ని శిరస్సుపై పెట్టి ఊరేగించి కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

బూరుగుపల్లి ఆధ్వర్యంలో 14వ రోజు దీక్ష

విశాలాంధ్ర-పెరవలి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సోమవారం కానూరు గ్రామంలో నిడదవోలు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషా రావు ఆధ్వర్యంలో 14వ రోజు సామూహిక నిరాహార దీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి పుష్పవతి అతికాల రామ కృష్ణమ్మ (శ్రీను), వాకలపూడి వీర్రాజు, తూము మునసబు, కరుటూరి రాజేంద్రప్రసాద్, అనపర్తి శ్రీరామచంద్రమూర్తి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఆర్‌కు వినతి పత్రం

విశాలాంధ్ర - తాళ్లపూడి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న తాము భావవ్యక్తీకరణకు కూడా నోచుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని, తమ న్యాయమైన కోర్కెలను ధర్నా ద్వారా తెలపాలని విజయవాడ లో జరిగే మహా ధర్నా కు తరలి వెళ్లకుండా పోలీసులు తమని, అడ్డుకున్నారని సీఐటీయూ అనుబంధ సంస్థ అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సంఘ నాయకురాలు జ్యోతి తదితరులు విమర్శించారు. సోమవారం తాళ్ళపూడి మండల అంగన్ వాడి వర్కర్లు, హెల్పర్లు తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెల సాధనకు ధర్నాకు ఆటంకం కలిగించడంతో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. పోలీసులు కూడా తమను ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం తక్షణం న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని కోరారు.

శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్టుకు మహారాజా పోషకుల లక్ష విరాళం

విశాలాంధ్ర - కాకినాడ /ఐ పోలవరం : నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మహిమా న్వితుడైన మురమళ్ల శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి భక్తుడు సోమవారం భారీ విరాళం అందించారు. మురమళ్ల గ్రామానికి చెందిన జంపన సుబ్బరాజు దంపతులు అన్నదానం నిమిత్తం 1 లక్ష (లక్ష) రూపాయలు చెక్ రూపంలో ఆలయ చైర్మన్ పెన్మత్స వాసురాజు, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణలకు అందజేశారు. "శ్రీ వీరేశ్వర అన్నదాన ట్రస్ట్"కి 80జి వర్తింపు ఉన్నందున విరివిగా విరాళాలు అందించాలని ఏదేని గుర్తింపు కార్డ్ చూపించి అన్నదాన విరాళంలో పాల్గొనాలని అధికారులు సూచించారు. తొలుత వీరికి అర్చకులు ప్రత్యేక దర్శనం అందించి అనంతరం ఆలయ మర్యాదలతో శేష వస్త్రం, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేసి సత్కరించారు.

సిద్ధి వినాయకుని దర్శించుకున్న బుచ్చిబాబు

విశాలాంధ్ర - కాకినాడ, ఐ పోలవరం : మురమళ్ళ గ్రామపంచాయతీ పరిధిలో కొత్తమురమళ్ల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సిద్ధి వినాయక స్వామిని వినాయక చవితి నవరాత్రులు మహోత్సవ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జి దాట్ల సుబ్బరాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు. శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చేపట్టే గణపతి నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. శాలివాహన సంఘం ప్రతినిధులు అమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు మహిళలు యువకులు, శాలివాహన సంఘం కులస్తులు బుచ్చిబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర తెలుగు యువత ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్, ఐ పోలవరం మండల టిడిపి నాయకులు ఏలూరి సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఠాణేలంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి బాదంపూడి ప్రసాద్ శర్మ(కొత్తలంక బాబ్జి) పర్యవేక్షణలో మొల్లేటి లక్ష్మణరావు దంపతులచే విశేష అభిషేకము, గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. వ శివమాల ధరించి కాశీ నుండి అమర్నాథ్ వరకు దాదాపు 300 పైగా శివాలయాలను దర్శించి ఆరోగ్యాని కూడా లెక్క చేయకుండా పార్వతీ పరమేశ్వరుల కృపకు పాత్రుడైన ఠాణేలంక గ్రామానికి చెందిన మొల్లేటి లక్ష్మణరావు దంపతులను ఆలయ కమిటీ వారు, పెద్దలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక బాలానంద సంఘం మరియు శ్రీ బలుసులమ్మ తల్లి యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : సెప్టెంబర్ 27 వ తేదీ బుధవారం రాజమహేంద్రవరం రూరల్ మండలానికి చెందిన ప్రజల నుంచి " జగనన్నకు చెబుదాం " అర్జీలను స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేవలం రాజమండ్రి రూరల్ నియోజక వర్గం కు చెందిన ప్రజల నుంచి అధికారులు నేరుగా ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతోందని అన్నారు. కేవలం రాజమండ్రి రూరల్ మండలానికి చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం నాడు అప్పటికప్పుడే జేకేసి పోర్టల్ అర్జీ వివరాలు నమోదు చేసి, రశీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ రూరల్ పరిధిలో ఉన్న దృష్ట్యా కలెక్టరేట్ నందు ఉదయం 10 నుంచి ప్రజల నుంచి జే కే సి అర్జీలను స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు.

రైతులకు మేలు భూరక్ష పథకం

విశాలాంధ్ర - తాళ్లపూడి : రైతులందరికీ మేలు చేకూర్చే పథకం జగనన్న భూరక్ష పథకం అని తాళ్ళపూడి ఎంపీపీ పోసిరాజు, మండల వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రీ సర్వే అయిన తరువాత రైతులకు పాస్ బుక్ లను అంద చేసే కార్యక్రమం పోచవరం గ్రామం లో నిర్వహించారు. కాకర్ల ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ భూములు వివరాలను పరిశీలించుకుని తప్పులుంటే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు వినియోగపడే ఈ పథకం వల్ల రైతులు తమ భూముల వివరాలు పొందు పరచబడ తాయని తెలిపారు. కార్యక్రమంలో రీ సర్వే డిటీ భారతి, రాగోలపల్లి సొసైటీ అధ్యక్షులు దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : కాకినాడలోని జగన్నాధపురంలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామివారి దేవస్థానము పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం దేవస్థానంపైన ఉన్న కళ్యాణమండపంలో అత్యంత వేడుకగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ పాలకమండలికి చైర్మన్గా జగన్నాథన్ విజయ్ కుమార్, సభ్యులుగా పేర్ల కాశీరత్నం, గుండవరపు లక్ష్మీ కొండలరావు, తలాటం గోవింద రాజులు, పెండెం సత్యనారాయణ, కింతాడ లావణ్య, పొందూరు రంగాచార్యులు, బొడ్డు ధనలక్ష్మి, కనిగళ్ళ నాగమణి, దాసరి వెంకన్నలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తనకు వెంకటేశ్వర స్వామి అంటే ఎనలేని భక్తని ఆలయాన్ని అభివృద్ధి పరిచి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ విజయ్ కుమార్తో పాటు పాలకమండలి సభ్యులకు పలువురు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఉచితంగా కంటి పరీక్షలు

విశాలాంధ్ర - తాళ్లపూడి : శ్రీ సత్యసాయి జన్మదిన శత జయంతి ఉత్సవాలు సందర్భంగా తాళ్లపూడి శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేసి ఉచితంగా మందులు, ఆపరేషన్లు చేయాల్సిన వారిని గుర్తించారు. తాళ్ళపూడి ఆర్య వైశ్య సత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేమగిరి పరమ- హంస కంటి ఆసుపత్రి సిబ్బంది, సాయి సంఘ సేవకులు పాల్గొన్నారు. మొత్తం 153 మందికి వైద్య పరీక్షలు చేయగా, 12 మందికి ఆపరేషన్లు చేయాలని, 36 మందికి కళ్ళ జోళ్ళ పంపిణీ జరగాలని గుర్తించారని సాయి సంఘ సేవకుడు బాణాల సాయి పేర్కొన్నారు.

టీడీపీ సంతకాల సేకరణ

విశాలాంధ్ర-దేవరపల్లి : రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందని గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్ రాజు అన్నారు. దేవరపల్లిలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ& నిరంకుశంగా వ్యవహరించి అక్రమంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గన్నమని హరికృష్ణ, కాట్రు భీమరాజు, ఉప్పులూరి రామారావు, ఎలమాటి అక్కిరాజు, లంక శ్రీను, యాగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వర స్వామి అన్న ప్రసాద ట్రస్ట్‌కు విరాళాలు

విశాలాంధ్ర - అయినవిల్లి : రాజానగరం మండలం వెలుగు బంధకు చెందిన అయ్యల సోమయాజుల భాస్కర భవాని శంకర్ శ్రీదేవి దంపతులు వినాయక చవితి మహోత్సవాల సందర్భంగా సోమ వారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకొని శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.1,01,116 విరాళం ఇచ్చారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సతీమణి, మీనాక్షి ఫౌండేషన్ ఫౌండర్స్ బేబి మీనాక్షి విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఒక రోజు అన్న ప్రసాద నిమిత్తం శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.51,116 విరాళం అందించారు. వారికి ఆలయ చైర్మన్ గుత్తుల నాగబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శేష వస్త్రంతో సత్కరించి, విఘ్నేశ్వర స్వామి చిత్రపటం బహూకరించారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం అందజేసారు. వారి వెంట స్థానిక జడ్పీటిసి గన్నవరపు శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులున్నారు.

సంతోష్ దీదీకి ఘన స్వాగతం

బ్రహ్మకుమారి ఆనంద భవనం ప్రారంభం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోటలోని నూతనంగా నిర్మించిన ఆధ్యాత్మిక కేంద్రం బ్రహ్మకుమారి ఆనంద భవనం సోమవారం ఉదయం సంతోష్ దీదీ ప్రారంభించారు. సుమారు 60 సంవత్సరాలుగా సంతోష్ దీదీ సేవలందిస్తూ సుమారు 140 దేశాల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు లక్ష్మీ, అపర్ణలు మాట్లాడుతూ సంతోష్ సంతోష్ దీదీ సామర్లకోటకు రావడం ఎంతో సంతోషమని అన్నారు. ఆమెకు ఘన స్వాగతం ఏర్పాట్లను చేశారు. భవనం ప్రారంభం అనంతరం ఆధ్యాత్మిక ఉపన్యాసం ద్వారా సంతోష్ దీదీ భక్తులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం అన్నపూర్ణ కళ్యాణ మండపంలో భక్తులు ఉద్దేశించి సంతోష్ దీదీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, దవులూరి సుబ్బారావు, మునిసిపల్ కమిషనర్ రామారావు, రజనీ దీదీ, అన్నపూర్ణ దీదీ, శివలీల బెహన్, సత్యవతి, బిక్కిన సాయి, నక్క జానకి రామయ్య తదితరులు భారీగా పాల్గొన్నారు.

నికర లాభంలో సభ్యులకు10 శాతం డెవిడెండ్ చెల్లింపు

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: నికర లాభంలో సభ్యులకు 10 శాతం డెవిడెండ్ చెల్లించినట్లు చివటం పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు కొఠారు సత్యనారాయణ తెలిపారు. సోమవారం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 2022-23 సంవత్సరానికి గాను సొసైటీలో 10 కోట్ల 17 లక్షల వ్యాపారం నిర్వహించగా, గత సంవత్సరం కంటే 13 శాతం వ్యాపారం పెరిగినట్లు తెలిపారు. 867 మంది సభ్యులున్న తమ సొసైటీలో సభ్యులకు వరుసగా మూడవ సంవత్సరం కూడా డెవిడెండ్ చెల్లించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ సభ్యులు బొర్రా సూర్యనారాయణ, ఇల్లింద్రపర్తి మీరయ్య, సొసైటీ సభ్యులు, సీఈవో వీ. సత్యనారాయణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రావులపాలెంలో ఫార్మసిస్టుల ర్యాలీ

విశాలాంధ్ర - రావులపాలెం : ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా రావులపాలెంలో సోమవారం లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రావులపాలెం సిఐ ఎన్. రజిని కుమార్, ఎస్ఐ వెంకటరమణ, లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్‌లు ప్రారంభించారు. రావులపాలెం వెంకటేశ్వర థియేటర్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో ఫార్మసిస్టులు ఉత్సాహంగా పాల్గొని అవయవ దానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రావులపాలెం పురవీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఫార్మసిస్ట్ దినోత్సవంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు లిదియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఫార్మసిస్ట్ స్ట్రైనితనింగ్ హెల్త్ సిస్టమ్ "అంగ్ దాన్ మహాదాన్" అంశాన్ని ఆధారం చేసుకుని పెయింటింగ్, పోస్టర్ ప్రదర్శనలు వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. వీటిలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గొల్లపల్లి సజిత్ కిషన్, సెక్రెటరీ గొల్లపల్లి శ్రీధర్‌లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ గొల్లపల్లి సజిత్ కిషన్ మాట్లాడుతూ ఫార్మసిస్ట్ గురించి, ప్రస్తుత ఔషధ విధివిధానాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మనోహర్ బాబుశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత ఫార్మసిస్ట్ ఉద్యోగ అవకాశాల గురించి, మందుల షాపుల నుంచి ఔషధాలు రోగులకు సరఫరా చేసేటప్పుడు ఫార్మసిస్టులు ఏ విధమైన జాగ్రత్తలు పాటించాలి, ఇంకా రోగులకు ఏ విధమైన ధైర్యం చెప్పాలి. అనే అంశంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తయారు చేస్తున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-టీ నరసాపురం: అక్రమంగా మద్యం తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ ఎస్ఐ సుంకర సాయి స్వరూప్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో గల టి నరసాపురం మండలం మద్యాహ్నపు వారి గూడెం గ్రామంలో అక్రమంగా నాటుసారా తయారు చేస్తున్నారనే సమాచారంతో సోమవారం తన సిబ్బందితో దాడి చేసి వ్యక్తిని అరెస్టు చేసి అతనికి చెందిన సారాయి తయారికి ఉపయోగించే 200 లీటర్ల బెల్లపు వూటను నేరస్థలం వద్ద ధ్వంసం చేసి10 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.